

తీన్మార్ మల్లన్న-ఎమ్మెల్సీ, తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు


తెలంగాణ

# జీవగడ్డ

ఎడిటర్:
మోటపలుకుల వెంకట్
డిజిటల్ పత్రిక








ఎడిటర్ : మోటపలుకుల వెంకట్ , ఆదివారం 01-03-2026 సంపుటి :02 సంచిక : 143 పేజీలు :04 వెల : 3.00


# శారదా పీఠం భూములపై
# సీఎం రేవంత్ కీలక నిర్ణయం

## 99 రోజుల యాక్షన్ ప్లాన్‌పై చర్చ

హైదరాబాద్, ఫిబ్రవరి 28 : కోకాపేట శారదా పీఠం భూములపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ కీలక నిర్ణయం తీసుకున్నారు. జలమండలికి కేటాయించిన భూ కేటాయింపులు రద్దు చేశారు. ఆ భూములను శారదా పీఠానికే కొనసాగించాలని ఆదేశాలు జారీ చేశారు. నిర్మాణాల తాజా స్థితి తెలియజేయనందుకు.. అధికారులపై సీఎం రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి శ్రీధర్‌బాబును కలిసి వివరాలు ఇవ్వాలని శారదా పీఠం ప్రతినిధులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. కోకాపేట భూముల వ్యవహారంపై ప్రభుత్వం సీరియస్ అయింది.

సీఎం రేవంత్‌రెడ్డి ఇవాళ(శనివారం) సచివాలయంలో వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. 99 రోజుల యాక్షన్ ప్లాన్‌పై సమావేశంలో అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై సీఎం దిశానిర్దేశం చేశారు. మార్చి నుంచి జూన్ వరకు 99 రోజుల యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎంఓ అధికారులు పాల్గొన్నారు.



2



# భూభారతి పేరుతో
# భారీ స్కామ్

జనగామ, ఫిబ్రవరి 28: కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర ఆరోపణలు చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ సర్కార్ భూభారతి పేరుతో భారీ స్కామ్ చేస్తోందన్నారు. నిషేధిత భూముల జాబితాను పెంచుకుంటూ వసూళ్లకు పాల్పడుతున్నారని విమర్శించారు. సెటిల్‌మెంట్ అయిన తర్వాత నిషేధిత జాబితా నుంచి భూములను తొలగిస్తున్నారని అన్నారు. విలువైన భూములను నిషేధిత జాబితాలో చేర్చి అక్రమ వసూళ్లు చేస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. భూభారతి స్కామ్‌లో అసలు నిజాలను బయటకు రానివ్వట్లేదని విమర్శించారు.

2




టెహ్రాన్: ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా సంయుక్తంగా శనివారంనాడు చేపట్టిన దాడుల్లో ఇరాన్ రక్షణ మంత్రి అమీర్ నాసిర్జాదే మృతి చెందినట్టు తెలుస్తోంది. ఇజ్రాయెల్ మిటలరీ ఆపరేషన్స్ వర్గాలు ఈ విషయాన్ని వెల్లడించాయి. అయితే దీనిపై ఇరాన్ అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు. అమీర్ నాసిర్జాదే 2024 ఆగస్టు నుంచి ఇరాన్ రక్షణ మంత్రిగా వ్యవహరిస్తున్నారు. గతంలో ఇరానియన్ సాయుధ దళాల డిప్యూటీ ఆఫ్ స్టాఫ్‌గా, ఇరాన్ ఎయిర్‌ఫోర్స్ కమాండర్‌గా సేవలందించారు. ఇదే దాడుల్లో ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ కమామండర్ మహమ్మద్ పాక్పౌర్ కూడా మరణించినట్టు మీడియా కథనాలు వెల్లడించాయి. ఇజ్రాయెల్ వర్గాలు ఈ విషయాన్ని ధ్రువీకరించాయి. ఇరాన్ మాత్రం ఇంకా స్పందించాల్సి ఉంది.ఇరాన్ నాయకులే లక్ష్యంగా ఇజ్రాయెల్-అమెరికా టెహ్రాన్‌పై దాడులకు దిగాయి. టెహ్రాన్‌లోని మొత్తం 30 ప్రాంతాలపై బాంబుల వర్షం కురిపించాయి. ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీ నివాసాన్ని టార్గెట్ చేసుకుని ఇజ్రాయెల్ దళాలు దాడులకు దిగాయి. అయితే ఖమేనీ అంతకు ముందే సురక్షితంగా తప్పించుకున్నట్టు సమాచారం. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ, అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియన్ లక్ష్యంగానే ఈ దాడులు జరిగినట్టు కథనాలు వెలువడుతున్నాయి.

# విద్యా కమిషన్ సిఫారసులతో పేద
# విద్యార్థులు విద్యకు దూరం

హైదరాబాద్, ఫిబ్రవరి 28 : తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యా కమిషన్ రిపోర్టును చెత్తబుట్టలో వేయాలని ఎద్దేవా చేశారు. విద్యారంగ అభ్యున్నతి కోసం సిఫారసులేవి? అని ప్రశ్నించారు. టీచర్ల జీతాలను తగ్గించాలని చెప్పడం సిగ్గుచేటని అన్నారు. విద్యావేత్తలు లేని విద్యా కమిషన్ ఇదని విమర్శించారు. ఇవాళ(శనివారం) హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో బండి సంజయ్ మాట్లాడారు. అర్బన్ నక్సలైట్ ఆధ్వర్యంలో వేసిన కమిషన్‌కు విలువేముంది..? అని నిలదీశారు.

2



తెలంగాణ జీవగడ్డ
ఎడిటర్:
మోటపలుకుల వెంకట్
డిజిటల్ పత్రిక
జనరల్ న్యూస్
ఆదివారం
01.03.2026


## 'కుమ్మెర' ఘటనతోనైనా బీసీ
# రక్షణచట్టం రావాలి

నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో ఈ నెల 18న జరిగిన ఘటన కేవలం నేరం కాదు, అది భారతీయ సామాజిక ఆత్మకు తగిలిన లోతైన గాయం. అగ్రవర్ణ అహంకారం కారణంగా రెండు నెలల పసికందు (బేబీ మౌనిక) ప్రాణాలు వదలడం అనే ఘటన ఆధునిక ప్రజాస్వామ్యంలో కాకుండా మనం ఇంకా మధ్యయుగపు అంధకారంలోనే ఉన్నామని చాటిచెబుతోంది. ఆ ఘటనలో వంద రూపాయల కొబ్బరికాయ రుసుం వివాదం ఒక సాకు మాత్రమే; దాని వెనుక శతాబ్దాల కుల అహంకారం, కులాంతర వివాహాలపై కసి, పెత్తందారీ పోకడలు ఉన్నాయి.
కుమ్మెర మల్లన్న జాతరలో బాధితురాలు కీర్తి తన భర్త గణేశ్, అత్త చంద్రకళతో కలిసి స్వామి దర్శనానికి వెళ్లినప్పుడు, నిర్వాహకులు రూ.100 రుసుం చెల్లించాలని డిమాండ్ చేశారు. అప్పుడు వారిని కీర్తి అడిగిన ప్రశ్నలు అత్యంత తార్కికమైనవి: 1) 'మేము కూడా ఇదే గ్రామస్థులం కదా, మా దగ్గర డబ్బులు ఎందుకు వసూలు చేస్తున్నారు? 2) మేము కుల వృత్తులు చేసుకుని బ్రతికేవాళ్లం, మా దగ్గర డబ్బులు తీసుకోవడం ధర్మమా? 3) ఒకవేళ మేము మీకు డబ్బులు ఇచ్చినందుకు మీరు దానికి రశీదు ఇస్తారా? మరి రశీదు లేకుండా డబ్బులు ఎందుకు కట్టాలి?' ఈ ప్రశ్నలు అగ్ర కులస్థులకు అవమానంగా అనిపించాయి. వారి దృష్టిలో కీర్తి ఒక 'తక్కువ కులం' మహిళ. వెనుకబడిన వర్గానికి చెందిన ఒక స్త్రీ, ఇలా తల ఎత్తి తమను ప్రశ్నించడం వారి సామాజిక అహంకారాన్ని దెబ్బతీసింది. కీర్తి కుటుంబంపై జరిగిన దాడి, రాజ్యాంగం కల్పించిన సమానత్వపు హక్కు (నిబంధనలు 14, 15)తో పాటు, గౌరవంగా జీవించే హక్కు (నిబంధన 21)కు ప్రత్యక్ష ఉల్లంఘనే.

ఈ దాడి వెనుక లోతైన సామాజిక కారణం ఉంది. కీర్తి మాదిగ సామాజికవర్గానికి చెందిన మహిళ కాగా, ఆమె భర్త గణేశ్ చాకలి సామాజికవర్గానికి చెందినవారు. గణేశ్ సోదరులు కూడా కులాంతర వివాహాలు చేసుకున్నారు. ఇలాంటి కులాంతర వివాహాలు కులాల మధ్య అంతరాలను చెరిపేస్తాయి. కుల వ్యవస్థ నిలవాలంటే 'రక్త స్వచ్ఛత' ఉండాలని నమ్మే పెత్తందార్లకు ఇది మింగుడు పడలేదు. నేటి ఈ దాడి వెనుక అసలు కారణం అదే.

గ్రామాల్లోని కుల చేతివృత్తులవారు అగ్రవర్ణాల వారికి ఉచితంగా సేవ చేయాలనే 'వెట్టి' సంస్కృతి ఇంకా పోలేదు. రాజ్యాంగంలోని 23వ నిబంధన 'బలవంతపు చాకిరీ నిరోధం' గురించి తెలుపుతోంది. గ్రామాల్లో జరుగుతున్నది కేవలం సామాజిక వివక్ష కాదు, ముమ్మాటికీ రాజ్యాంగ ఉల్లంఘనే. శ్రమకు విలువ ఇవ్వనివారు, కొబ్బరికాయకు మాత్రం వంద రూపాయల వెల కట్టడం వారి దోపిడీ మనస్తత్వానికి నిదర్శనం. కీర్తి అడిగిన హక్కుల ప్రశ్న పెత్తందారీ అహంకారానికి తగిలిన దెబ్బ.
లలిత కుమారి వర్సెస్ ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం కేసులో సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం, తీవ్రమైన నేరం జరిగినప్పుడు వెంటనే ప్రథమ సమాచార నివేదిక (ఖీ×=) నమోదు చేయాలి. కానీ సర్పంచ్ ఒత్తిడితో బాధితుల పైనే పోలీసులు ఎదురు కేసులు నమోదు చేశారు. పసిపాప మరణించినా, దానిని హత్య (సెక్షన్ 302) కింద కాకుండా బలహీనమైన సెక్షన్ల కింద నమోదు చేయడం అన్యాయం. ఇది కేవలం ఒక వ్యక్తి చేసిన తప్పు కాదు, వ్యవస్థీకృతమైన హింస.ఈ అరాచకాలను అరికట్టడానికి బీసీ రక్షణ చట్టం అనివార్యం. ఈ చట్టం కోసం 2009 నుంచి బీసీ మహాజన సమితి, కుల నిర్మూలన వేదిక, సత్యశోధక మహాసభ పోరాడుతున్నాయి. ఈ డిమాండ్ కోసం నేను వ్యక్తిగతంగా అనేక జిల్లాల్లో పర్యటించి బాధితుల గొంతుకను వినిపించాను.
ఫలితంగా గతంలో ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం ఈ డిమాండ్‌ను స్వీకరించి, ఆ చట్టం కోసం విధివిధానాలు రూపొందించింది. తెలంగాణలో కూడా బీసీలపై దాడులు నిరంతరం కొనసాగుతున్నందున, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం తరహాలోనే బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం తక్షణమే రావాలి.కులం ఉన్నంత కాలం ఇలాంటి దాడులు జరుగుతూనే ఉంటాయి. నిందితులపై హత్య కేసు నమోదు చేసి, వేగవంతమైన న్యాయస్థానంలో విచారించి, వారికి ఆరు నెలల్లోగా శిక్ష పడేలా చూడాలి. బాధిత కుటుంబానికి కోటి రూపాయల పరిహారం, ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి. అసెంబ్లీలో బీసీ రక్షణ చట్టాన్ని ఆమోదించాలి. పసికందు మౌనిక మరణం వృథా కాకూడదు అంటే అగ్రవర్ణ అహంకారం అంతం కావాలి.

# శారదా పీఠం భూములపై సీఎం రేవంత్ కీలక నిర్ణయం

హైదరాబాద్, ఫిబ్రవరి 28 : కోకాపేట శారదా పీఠం భూములపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ కీలక నిర్ణయం తీసుకున్నారు. జలమండలికి కేటాయించిన భూ కేటాయింపులు రద్దు చేశారు. ఆ భూములను శారదా పీఠానికే కొనసాగించాలని ఆదేశాలు జారీ చేశారు. నిర్మాణాల తాజా స్థితి తెలియజేయనందుకు..
అధికారులపై సీఎం రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి శ్రీధర్‌బాబును కలిసి వివరాలు ఇవ్వాలని శారదా పీఠం ప్రతినిధులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. కోకాపేట భూముల వ్యవహారంపై ప్రభుత్వం సీరియస్ అయింది.
99 రోజుల యాక్షన్ ప్లాన్‌పై చర్చ..
సీఎం రేవంత్‌రెడ్డి ఇవాళ(శనివారం) సచివాలయంలో వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. 99 రోజుల యాక్షన్ ప్లాన్‌పై సమావేశంలో అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై సీఎం దిశానిర్దేశం చేశారు. మార్చి నుంచి జూన్ వరకు 99 రోజుల యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, సీఎంఓ



ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎంఓ అధికారులు పాల్గొన్నారు.
కాకినాడ జిల్లా పేలుళ్ల ఘటనపై సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి..
కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలంలో బాణసంచా తయారీ కేంద్రంలో ఇవాళ(శనివారం) భారీ పేలుడు సంభవించింది. ఈ ప్రమాదంలో మృతుల సంఖ్య 23కి చేరింది. ఈ ఘటనపై సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్ రావు తీవ్ర ఆరోపణలు

జనగామ, ఫిబ్రవరి 28: కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర ఆరోపణలు చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ సర్కార్ భూభారతి పేరుతో భారీ స్కామ్ చేస్తోందన్నారు. నిషేధిత భూముల జాబితాను పెంచుకుంటూ వసూళ్లకు పాల్పడుతున్నారని విమర్శించారు. సెటిల్‌మెంట్ అయిన తర్వాత నిషేధిత జాబితా నుంచి భూములను తొలగిస్తున్నారని అన్నారు. విలువైన భూములను నిషేధిత జాబితాలో చేర్చి అక్రమ వసూళ్లు చేస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. భూభారతి స్కామ్‌లో అసలు నిజాలను బయటకు రానివ్వట్లేదని విమర్శించారు.35 మండలాల్లో ఈ స్కామ్ జరిగిందని, భూభారతి పోర్టల్‌లో ఎడిట్ ఆప్షన్ ఆపరేటర్లకు ఎలా దొరికిందని మాజీ మంత్రి ప్రశ్నించారు. అమాయక రైతులకు నోటీసులు ఇచ్చి భయపెడుతున్నారని మండిపడ్డారు. లక్ష ఎకరాల ఎస్సీ, ఎస్టీ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని ఆరోపించారు. ఎన్నికల ముందు పట్టాలిస్తామని చెప్పి, ఇప్పుడు స్వాధీనం చేసుకున్నారని మాజీ మంత్రి విమర్శించారు. 'మా మీద సిట్‌లు వేసే బదులు ఈ స్కామ్‌పై సిట్, సిఐడీ విచారణ చేయాలి' అని హరీశ్ రావు డిమాండ్ చేశారు.కాజీపేటలో నిర్మిస్తున్నది కోచ్ ఫ్యాక్టరీనా లేక వ్యాగన్ ఫ్యాక్టరీనా అనే దానిపై స్పష్టత లేదని హరీశ్ రావు పేర్కొన్నారు. రైల్వే కోచ్ ఫ్యాక్టరీ అయితే కేంద్రం వెంటనే గెజిట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మహారాష్ట్ర లాథూర్‌కు ఒక



న్యాయం, కాజీపేటకు మరొక న్యాయమా అని ఆయన ప్రశ్నించారు. స్థానికులకే ఉద్యోగాలు ఇవ్వాలని, లేకపోతే ఫ్యాక్టరీ ఓపెనింగ్‌కు వచ్చే బీజేపీ మంత్రుల పర్యటనను అడ్డుకుంటామని హెచ్చరించారు. కాజీపేటను రైల్వే జోన్‌గా మార్చాలన్నారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ చొరవ చూపాలని, లాథూర్ తరహాలో రిజర్వేషన్లు ఇచ్చి ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఆటో డ్రైవర్లను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో రాజ్యసభలో ఈ అంశాలపై బీఆర్ఎస్ కొట్లాడుతుందని మాజీ మంత్రి హరీశ్ రావు స్పష్టం చేశారు.

# విద్యా కమిషన్ సిఫారసులతో పేద విద్యార్థులు విద్యకు దూరం

హైదరాబాద్, ఫిబ్రవరి 28 :
తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యా కమిషన్ రిపోర్టును చెత్తబుట్టలో వేయాలని ఎద్దేవా చేశారు. విద్యారంగ అభ్యున్నతి కోసం సిఫారసులేవి? అని ప్రశ్నించారు. టీచర్ల జీతాలను తగ్గించాలని చెప్పడం సిగ్గుచేటని అన్నారు. విద్యావేత్తలు లేని విద్యా కమిషన్ ఇదని విమర్శించారు. ఇవాళ(శనివారం) హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో బండి సంజయ్ మాట్లాడారు. అర్బన్ నక్సలైట్ ఆధ్వర్యంలో వేసిన కమిషన్‌కు విలువేముంది..? అని నిలదీశారు. మధురామ్లఫలం దానిమ్మ!విద్యాశాఖకు మంత్రి లేరనే విషయాన్ని కూడా గుర్తించని కమిషన్ ఎందుకు? అని బండి సంజయ్ ప్రశ్నల వర్షం కురిపించారు. చాక్ పీసులకు పైసల్లేక, స్కావెంజర్లు లేక స్కూళ్లు అల్లాడుతుంటే పరిష్కార మార్గాలు చూపరా..? అని ఫైర్ అయ్యారు. కనీస ఉత్తీర్ణత మార్కులను 35 నుంచి 45కు పెంచడం దుర్మార్గమని అన్నారు. పేద విద్యార్థులు స్కూల్ స్థాయిలోనే ఫెయిలై ఉన్నత విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. విద్యావేత్తలు, ఉపాధ్యాయ సంఘాలతో, విద్యార్థుల తల్లిదండ్రుల అభిప్రాయాలను తీసుకోకుండా రూపొందించిన ఏకపక్ష నివేదిక ఇదని ధ్వజమెత్తారు.



ఉపాధ్యాయులకు అవమానం..
ఉపాధ్యాయులను విద్యా కమిషన్ అవమానించిందని బండి సంజయ్ మండిపడ్డారు. స్థానిక పరిస్థితులను పట్టించుకోకుండా విదేశాల్లో తిరిగి నివేదిక ఇస్తే ఒరిగేదేముంది..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. ఉపాధ్యాయులారా...మీకు అండగా బీజేపీ ఉంటుందని భరోసా కల్పించారు. ఇళ్ల కూల్చివేతలో రేవంత్‌రెడ్డికి గిన్నిస్ రికార్డు ఖాయమని ఎద్దేవా చేశారు. మావోయిస్టుల విషయంలో రేవంత్‌రెడ్డిది ద్వంద్వ వైఖరి అని ఆగ్రహించారు. అర్బన్ నక్సలైట్లను కమిటీల్లో వేస్తారని... లొంగిపోయిన మాజీలను ప్రోత్సహిస్తున్నారని బండి సంజయ్ దుయ్యబట్టారు.

# పొంగిన ప్రేమలు!

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన ఒకే ఒక్కరోజు ఇజ్రాయెల్ పర్యటనతో ఇరుదేశాల సంబంధాల్లో నవశకానికి నాందిపలికారని మీడియా చర్చల్లో కొందరు విశ్లేషకులు మురిసిపోతున్నారు. 'సేమ్ పించ్' అంటూ దేశాధినేతలు ఇద్దరూ జోకులు వేసుకోవడం నుంచి దేశాల మధ్య సాన్నిహిత్యం వరకూ స్నేహం ఒక్కసారిగా అనేకమెట్లు ఎక్కిందని సంతోషిస్తున్నారు. ఇరుదేశాలూ తమబంధాన్ని అదనంగా 'ప్రత్యేక' చేర్చి వ్యూహాత్మక భాగస్వామ్యం స్థాయిని పెంచుకోవడమే కాక, రేపోమాపో స్వేచ్ఛావాణిజ్య ఒప్పందాన్ని కూడా చేసుకోబోతున్నాయి. మిత్రుడికంటే ఎక్కువ అని మోదీని నెతన్యాహూ ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్నారు. పర్యటన ఆరంభం నుంచి తిరిగి విమానం ఎక్కించే వరకూ మోదీని క్షణం కూడా విడిచిపెట్టలేదు. అంత గౌరవంగా చూసుకొని, ఎంతో ఘనంగా సత్కరించి పంపుతున్నప్పుడు మీరూ వచ్చి మా ఆతిథ్యాన్ని స్వీకరించండి అని ఆహ్వానించడం మర్యాద కనుక మోదీ అదే చేశారు.

వాణిజ్యం, వ్యవసాయం, విద్య, ఇంధనం, సైబర్‌స్పేస్ తదితర మొత్తం పదిహేడు రంగాల్లో ఉభయదేశాల మధ్యా ఒప్పందాలు కుదిరాయి. టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ ద్వారా మిలటరీ హార్డ్‌వేర్ రెండుదేశాలూ కలిసి అభివృద్ధిచేస్తాయి. దీర్ఘకాలిక భాగస్వామ్యం స్థాయి మరింత హెచ్చింది కనుక రక్షణరంగంలో ఇజ్రాయెల్ సహకారంతో పాటు వాటా కూడా హెచ్చుతుంది. కృత్రిమమేధ, క్వాంటమ్, కీలక ఖనిజాల రంగాల్లోనూ ఇజ్రాయెల్ సహకారం లభించబోతోంది. ఇక, శాంతి, స్థిరత్వం, ఘర్షణలు, ఉగ్రవాదం ఇత్యాది పదజాలంతో మోదీ చేసిన ప్రకటనలు నెతన్యాహూకు ఎంతో సంతృప్తి కలిగించి ఉంటాయి. డిసెంబరులోనే నెతన్యాహూ ఈ పర్యటన తేదీని ప్రకటించిన నేపథ్యంలో, మోదీ మద్దతు సాధించడానికి ఈ స్వల్ప సమయాన్ని నెతన్యాహూ ఎంతో ప్రణాళికాబద్ధంగా వినియోగించుకున్నట్టుంది. ఈ ఏడాది ఆయన ఎన్నికలు ఎదుర్కోబోతున్న తరుణంలో మిగతా దేశాధినేతల రాకపోకలు ఆయనకు అవసరం.




ప్రపంచమంతా తనను హీరోగా చూస్తున్నదని చెప్పుకోవడం ముఖ్యం. మోదీ పర్యటన ఈ విషయంలో ఆయనకు రాజకీయంగా ఉపకరిస్తుంది. ఏడేళ్ళక్రితం పర్యటనలో కంటే మోదీని నెతన్యాహూ అధికంగా కీర్తించడం, ఆలింగనాలు చేసుకోవడం అందుకే.

గాజాను సంపూర్ణంగా నేలమట్టం చేసి, శాంతి ఒప్పందం అంటూ ఒకటి ఎట్టకేలకు కుదిరినప్పటికీ, ఇప్పటికీ పాలస్తీనియన్లకు తగినంత ఆహారం అందనివ్వకుండా, దాడులు కొనసాగిస్తున్న నెతన్యాహూతో నేరుగా భేటీ కావడానికి మిగతాదేశాధినేతలు సంకోచిస్తున్న తరుణంలో మోదీ పర్యటన జరిగింది. వేలాదిమంది పాలస్తీనియన్లను సంహరించి, లక్షలాదిమందిని తరిమికొట్టి, మహామారణకాండకు కారకుడైన నెతన్యాహూ గాజా తదనంతరం వెస్ట్‌బ్యాంక్ సంపూర్ణ దురాక్రమణకు కుట్రలకు తెరదీసిన నేపథ్యంలో, ముస్లిం దేశాలతో పాటు, యూరప్ కూడా తీవ్రంగా గర్హిస్తున్నది. అందరూ తనను వదిలేసిన ఈ పాడుకాలంలో మోదీ తనకు అండగా వచ్చినందుకు నెతన్యాహూకు సంతోషం కలగడం సహజం. అవినీతి మీద విచారణలు, కేసులు ఒకపక్క ఉండగా, మరోపక్క ప్ర023నాటి ఘటనలో భద్రతావైఫల్యం కూడా నెతన్యాహూ పీకకు చుట్టుకుంది. తనవద్ద ఉన్న ఇజ్రాయెలీ బందీలను హమాస్ అప్పగించిందే తప్ప, సుదీర్ఘయుద్ధంలో నెతన్యాహూ సైన్యాలు ఎవరినీ విడిపించింది లేదు. హమాస్ అంతుచూస్తానన్న ఆయన శపథం కూడా నెరవేరలేదు. యుద్ధాన్ని సాగదీసి ఇజ్రాయెలీ ప్రజలకు, సైన్యానికి, ఖజానాకు తీవ్ర నష్టం కలిగించాడన్న ఆరోపణలు కూడా బలంగా ఉన్నాయి.

ఈ నేపథ్యంలో, హమాస్ ఉగ్రదాడిని ప్రస్తావించి, ఆ ఘోరకలిలో అనేకమంది ప్రాణాలు కోల్పోవడం పట్ల భారత్ తన బాధను పంచుకుంటున్నదంటూ ప్రకటించిన మోదీ, తదనంతరం నెతన్యాహూ సాగించిన మారణకాండలో డెబ్భైరెండువేల మంది పాలస్తీనియన్ల ప్రాణాలు కోల్పోయిన ఊసెత్తకపోవడం ఇజ్రాయెల్ ప్రధానికి నచ్చింది. పశ్చిమాసియాలో శాంతి మీద భారత ప్రయోజనాలు ఆధారపడివున్నాయని అంటున్న భారత ప్రధాని అక్కడి మిగతాదేశాలతో సత్సంబంధాల గురించి పెద్దగా పట్టించుకోకుండా, ఇజ్రాయెల్ పక్షాన గట్టిగా నిలబడతామని హామీ ఇచ్చినందుకు నెతన్యాహూ తెగ సంతోషించివుంటారు. మిగతాదేశాలు తనను యుద్ధపిపాసిగా వెలివేస్తే, అంతర్జాతీయ న్యాయస్థానం యుద్ధనేరస్తుడిగా ముద్రవేస్తే, మోదీ వచ్చి పలుమార్లు ఆలింగనం చేసుకున్నందుకు నెతన్యాహూ ఉబ్బితబ్బిబ్బయ్యారు. విమానం ఎక్కబోతున్న మోదీని ఏకంగా ముద్దాడేంత ప్రేమ పొంగుకొచ్చింది అందుకే.

తెలంగాణ జీవగడ్డ
ఎడిటర్:
మోటపలుకుల వెంకట్ డిజిటల్ పత్రిక








# జోరుమీదున్న చెన్నై చంద్రం

గత రెండు దశాబ్దాలకు పైగా చిత్రపరిశ్రమలో హీరోయిన్‌గా రాణిస్తూ, చెన్నై చంద్రంగా గుర్తింపు పొందిన త్రిష  వరుస చిత్రాల్లో  బిజీగా ఉన్నారు. ప్రస్తుతం ఆమె నటించిన చిత్రాలు వరుసగా విడుదలకు సిద్ధంగా ఉన్నాయి. మణిరత్నం 'థగ్ లైఫ్' తర్వాత తాజాగా సూర్య సరసన 'కరుప్పు'లో త్రిష నటించారు. ఈ చిత్రానికి ఆర్‌జే బాలాజీ దర్శకుడు. డ్రీమ్ వారియర్ పిక్చర్స్ పతాకంపై రూపొందింది. ఈ సినిమా ఏప్రిల్‌లో విడుదలకానుంది.అలాగే, తెలుగులో చిరంజీవి సరసన 'విశ్వంభర', మలయాళంలో మోహన్‌లాల్‌తో కలిసి నటించిన చిత్రం కూడా ఈ వేసవిలోనే విడుదల కానుంది. వీటితో పాటు తమిళంలో మరో రెండు మూడు చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉన్నారు త్రిష. వయసు పెరిగే కొద్దీ అనేక మంది  హీరోయిన్లు అవకాశాలను కోల్పోతుంటే త్రిషకు మాత్రం వరుసబెట్టి సినిమా అవకాశాలు వస్తుండటం గమనార్హం.

